జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 | సంచిక :304 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 09 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## శ్రీశైలం ప్రాజెక్టు వద్ద
# కృష్ణమ్మ పరవళ్లు





సీమను రతనాల సీమ చేయాలన్నదే లక్ష్యం
సీమ అభివృద్ధికి ఎన్టీఆర్ నుంచే కార్యక్రమాలు
ప్రాజెక్టులతో అన్ని ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం
వృధాగా పోతున్న 2వేల టిఎంసిలు వాడుకోవాలి
శ్రీశైలంలో నాలుగు గేట్లు ఎత్తి నీటి విడుదల
రైతు సంఘాలతో సమీక్ష..మల్లన్నకు ప్రత్యేక పూజలు
తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు

రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. పైనుంచి వచ్చిన జలాలతో 200 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో ఉంది. రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. సీమ స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా.



సిటీసివిల్ కోర్టుకు బాంబు
## బెదిరింపు
2లో..



హిమాచల్‌లో వరదలతో
## అతలాకుతలం
నీట మునిగిన బ్యాంకుకు కాపలా
బంగారం, నగదు దొంగల పాలుకాకుండా చర్యలు
కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు
2లో..



## అధికారం
లేకపోయేసరికి
కెటిఆర్ నిలవడం లేదు
డైరెక్ట్ ఎమెల్యే అయినోడికి రాజకీయాలు ఏం తెలుసు
పదేళ్లు పాలన వెలగబెట్టిన వారి చరిత్ర ప్రజలకు తెలుసు
రేవంత్‌ను గోకుడు ఎందుకు...తిట్టు తినడమెందుకు
మీడియా సమావేశంలో జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
2లో..



## బుందేల్‌ఖండ్ తరహాలో
## ఏపీకి కేంద్రం అదనపు సాయం
ఎపిలో మామిడి రైతులను ఆదుకోవాలి
చిల్లీ, జీడిపప్పు, మామిడి బోర్డులు ఏర్పాటు చేయాలి
కేంద్రవ్యవసాయ శాఖమంత్రి చౌహాన్‌తో అచ్చన్నా భేటీ

ఏపీలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. విభజనచట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాల యం ఏర్పాటు చేయాలని సూచించారు. అచ్చెన్నాయుడితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.
2లో..



## పరామర్శల పేరిట జగన్ అరాచకం
ఏడాది కాలంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి
తుని పర్యటనలో మంత్రి కొలుసు పార్థసారథి
2లో..



బిజినెస్ పార్కులో
## లోకేశ్ రోడ్ షో
సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటమ్ వ్యాలీ
సాంకేతిక విప్లవంలో ఇదో గేమ్ ఛేంజర్
2లో..

అసెంబ్లీలో ఏ అంశమైనా
# చర్చిస్తాం



కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది
కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
మానుకోటలో పేదలకు
ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ
2లో..

'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

హామీల అమలుపై 18 నెలలుగా
## ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం
మాట తప్పడం రేవంత్‌కు అలవాటే
ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
నీళ్లు ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా



తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్దంగా ఉందని చెప్పారు.
2లో..

## బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం

న్యూఢిల్లీ: బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలని కేంద్రాన్ని అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరులో మామిడి బోర్డ్‌ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. ఏపీలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. విభజనచట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాల యం ఏర్పాటు చేయాలని సూచించారు. అచ్చెన్నాయుడితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తొతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు నష్టం వాటిల్లుతోందన్నారు. కిలో ధర రూ.8కి పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరల లోటు- చెల్లింపు పథకం కింద మద్ధతు ధరగా రూ.12 నిర్ణయించినట్టు- కేంద్ర మంత్రికి వివరించారు. 6.5లక్షల మెట్రిక్ టన్నుల తొతాపురి కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు- ఖర్చు చేస్తుందని, కేంద్ర భాగస్వామ్యం కోరారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో కొనుగోలు పక్రియ ప్రారంభమైందన్నారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. మంత్రి అచ్చెన్నా యుడు వినతులపై సానుకూలంగా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందించారు. రాష్ట్రంలో వ్యవసాయరంగా సమగ్రా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. మామిడి ధర రూ.8లకి పడిపోవడంతో రైతులకి వచ్చిన నష్టనివారణకు మద్దతు ధర అనివార్య మైందని చెప్పారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. బుందేల్ఖండ్ తరహాలో ఏపీకి కేందప్రభుత్వం అదనపు సాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.

## పరామర్శల పేరిట జగన్ అరాచకం

**కాకినాడ:** పరామర్శల పేరిట వైఎస్ జగన్ అరాచకం సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కాకినాడ జిల్లా తునిలో ఇంటింటికీ తెదేపా, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ముందుగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించే అంశంపై కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పట్టణంలోని తారకరామనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. విద్యుత్తు, కాలువలు, ఉచిత గ్యాస్‌కి సంబంధించి పలు సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చేసిన తప్పులు, పాపాలు, దోపిడీలు మనసులో ఉన్నాయి కాబట్టే రెడ్ బుక్ పేరు చెబితే వైకాపా నాయకులు భయపడుతున్నారన్నారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పెట్టు-బడులు వస్తుంటే వైసీపీ తట్టుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని అన్నారు.

## సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటమ్ వ్యాలీ

బెంగుళూరు: మరో ఆరు నెలల్లో సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు ఏపీ ఐటిశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. క్వాంటమ్ వ్యాలీ భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఉద్ఘాటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ కేపబిలిటీ-సెంటర్లపై పెట్టుబడులు పెట్టాలని కోరారు. దేశంలో పేరెన్నికగన్న దిగ్గజ జీసీసీ సంస్థల ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేశ్ బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో రోడ్ షో నిర్వహించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం అన్నారు. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఏపీ రాజధాని అమరావతిలో మరో ఆరు నెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం కాబోతోంది. ఇది భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది. మరోవైపు విశాఖ మహానగరం ఐటీ హబ్‌గా తయారవుతోంది. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం ఏపీలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రాయితీలు అందజేస్తున్నాం. అధునాతన సాంకేతికతలకు నిలయంగా మారుతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

## సిటీసివిల్ కోర్టుకు బాంబు బెదిరింపు

హైదరాబాద్:నగరంలోని పాతబస్తీ సిటీ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్ కాల్ కలకలం సృష్టించింది. ఈ ఘటనతో కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. భద్రతా దళాలు, పోలీసులు అప్రమత్తమవుతూ, కోర్టులోని అన్ని కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ఫోన్ కాల్ వస్తూనే అధికారులు ఎలాంటి ప్రమాదం జరుగకుండా అతి వేగంగా స్పందించారు. చీఫ్ మెజిస్ట్రేట్ కోర్టును వెంటనే ఖాళీ చేయించి, తనిఖీలకు అనుమతిని ఇచ్చారు. అనంతరం కోర్టు ప్రాంగణంలోని అన్ని కోర్టులను మూసివేసి, అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కేసుల కోసం వచ్చిన ప్రజలను వెంటనే బయటకు పంపించారు.

# శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మ పరవళ్లు



శ్రీశైలం:రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండిపోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. తన జీవితంలో ఇవాళ చాలా సంతోష కరమైన రోజు అని చంద్రబాబు అన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం జలాశయం నిండటం శుభపరిణా మమని చెప్పారు. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు నాలుగు గేట్లను సీఎం ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత నీటి వినియోగదారులతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. అంతకుముందు శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు చేశా. రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. పైనుంచి వచ్చిన జలాలతో 200 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో ఉంది. రాయలసీమను ఎవరూ కాపాడలేరని గతంలో చాలామంది అన్నారు. సీమ స్థితిగతులు మార్చేందుకు ఎన్టీఆర్ నడుం బిగించారు. రాయలసీమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నా. సాగునీటి ప్రాజెక్టులకు రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా రాయలసీమ ప్రాంతాన్ని పట్టించుకోలేదు. జీడిపల్లికి నీరు తీసుకెళ్లే బాధ్యత మా ప్రభుత్వానిదే. ఈనెల 15 నాటికి ఆ ప్రాంతానికి నీరు రావాలని అధికారులకు టార్గెట్ విధించా. ఈనెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తాం. పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట.. అన్నీ మేమే తెచ్చాం. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలనేది నా లక్ష్యం అన్నారు. మేం చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది. దీంతో రెండు రాష్ట్రాల రైతాంగానికి మేలు జరుగుతుంది. రాయలసీమకు నీళ్లు వస్తున్నాయంటే పోలవరం వల్లే. సీమకు ఏమేం చేయాలో నా వద్ద బ్లూప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని రోడ్ల వ్యవస్థ ఈ ప్రాంతంలో ఉంది. గతంలో రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తినేవాళ్లం. పాలిష్డ్ రైస్ తిని చాలామంది షుగర్ వ్యాధి తెచ్చుకుంటున్నారు. ఇప్పుడంతా ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారు.. చిరుధాన్యాలు తింటున్నారు. కూరగాయలు, పండ్ల వినియోగం క్రమంగా పెరుగుతోంది. అన్ని రకాల పండ్లు పండే ప్రాంతం రాయలసీమ. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్నాయని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివని అభివర్ణించారు. నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారన్నారు. సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలని చెప్పారు. సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక్క రాయలసీమలోనే రూ.12, 500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల కోట్లు-మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాయలసీమలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోందని స్పష్టం చేశారు. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, కాణిపాకం, అహోబిలం, పుట్టపర్తి, కడప దర్గా.. తదితర ప్రదేశాలు మనకు పవిత్రమైన ఆస్తులని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలన్నారు. గోదావరి నీరు.. బనకచర్ల వరకు వస్తే కరవు అనే మాటే ఉండదని ఆయన పేర్కొన్నారు. ఏపీని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం.. ఆదాయం పెంచుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. వైసీపీ హయాంలో పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ. 3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని.. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఆ పెన్షన్లు రూ.4 వేలు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీ-న్లు ప్రారంభించామని.. మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉచిత బస్సుల ప్రయాణం కేవలం జిల్లాకే పరిమితం అన్నారు. ఆయా జిల్లాల్లో మాత్రమే

మహిళలకు తిరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు-ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిల ప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం



మహబూబాబాద్:బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు-దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు-చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు-ంది.

పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు

అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

## అధికారం లేకపోయేసరికి కెటిఆర్ నిలవడం లేదు

హైదరాబాద్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విదేశాల్లో చల్లదనం కోసం పోతున్నారని అన్నారు. నెలలో 20 రోజులు విదేశాల్లో కేటీఆర్‌కి ఏం పని అని ప్రశ్నించారు. కేసీఆర్ కోటాలో కేటీఆర్ డైరెక్ట్ ఎమ్మెల్యే అయిపోయాడని, రాజకీయ ఒడిదుడుకులు ఆయనకేం తెలుసని మండిపడ్డారు. తాము ఎన్నో వ్యవప్రయాసలతో రాజకీయ నేతలం అయ్యాం అని చెప్పారు. తమకున్న అనుభవాల ముందు కేటీఆర్ జీరో అని జగ్గారెడ్డి విమర్శించారు. 18 నెలలుగా అధికారం లేకపోయేసరికి కెటిఆర్‌కు మనసుకు పడతలేదన్నారు. గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కేటీఆర్ ఈ మధ్య తెలంగాణలో ఉండటం లేదు. నెలకోసారి విదేశాలకు వెళుతున్నాడు. నెలలో పది రోజులు ఇక్కడ, 20 రోజులు విదేశాల్లో ఉంటాడు. కాబట్టి సీఎం రేవంత్ రెడీ షెడ్యూల్ ఆయనకు తెలియదు. విదేశాల్లో తిరిగే కేటీఆర్‌కి సీఎం రేవంత్ ఏం చేస్తున్నది ఎందుకు తెలుస్తుంది. పదేళ్లు మంత్రిగా నువ్వు, సీఎంగా మీ నాయన చేశాడు. ఢిల్లీకి ఎందుకు పోతారో ఆ మాత్రం తెలియదా కేటీఆర్ అని ప్రశ్నించారు. ఎరువులు, నిధులు, నీళ్ల పంచాయతీ కోసం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లారు. కేసీఆర్ కుటుంబం ఢిల్లీకి లిక్కర్ దందా కోసం పోయింది. హరీష్ రావు, కేటీఆర్‌లు ఈడీ ఆఫీస్ల కోసం ఢిల్లీ వెళ్లారు. మా సీఎం కేంద్రం చుట్టు తిరుగుతున్నారు. కేటీఆర్‌కి సిస్టర్ స్ట్రోక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు ఢిల్లీ. మీ లాగా మాది గల్లి పార్టీ కాదు కదా. కేటీఆర్.. నీ స్ట్రోక్‌ల లొల్లి మాకెందుకు రుద్దుతున్నావు' అని అడిగారు. సన్నాసులు అనే మాటలు స్టార్ట్ చేసింది మీ అయ్యనే. మీరు తిట్టిన మాటలను కాస్త పాలిష్ చేసి తిడుతున్నారు. మేము సత్రం నడపడం లేదు, మీరు తిడితే మేము తిడతం. సీఎం రేవంత్ రెడ్డిని గోకుడు ఎందుకు, తన్నించుకోవడం ఎందుకు?. తిట్ల పురాణం మీదే.. మీరు ఒకటి అంటే మేం పది తిడుతున్నాం. కేటీఆర్ అమెరికాలో చదివి.. పదేళ్లు మంత్రిగా చేసాడు. చర్చ అసెంబ్లీలో చేయాలా?, కల్లు కాంపౌండ్‌లోనా?. కల్లు కాంపౌండ్‌కు రా అంటే ఎట్లా?. వెయ్యి కోట్లు పక్క రాష్ట్రాల ఎన్నికల్లో పంపింది కేసీఆర్ కుటుంబం. కేటీ-ఆర్ అబద్ధాల కోరు. అందరికీ వడదెబ్బ తగిలితే.. ఆయనకు ఫ్యామిలీ దెబ్బలు తగులుతున్నాయి. కేటీఆర్‌కి అవగాహనలేక ఇబ్బందిపడుతున్నారని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# హామీల అమలుపై 18 నెలలుగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం: కేటీఆర్




హైదరాబాద్: తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷-చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్దంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం

సిమ్లా: హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్త నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టు-కొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను.

# అగ్రవర్ణాలకు అనుకూలంగా రెవెన్యూ అధికారులు:

**అర్హులైన పేదలకు డికేటి పట్టాలు ఇచ్చి ఆన్లైన్ చేసి హద్దులు చూపించాలి.**

**- సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలో అసైన్మెంట్ ద్వారా పేదలకు ఇచ్చిన డీకేటి పట్టాలను రద్దు చేయడాన్ని ఖండిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ... 2002, 2007, 2008 సంవత్సరంలో ఎస్సీ, బీసీ, ఓసి లకు అసైన్మెంట్ లో అర్హులైన పేదలకు ఇచ్చిన డీకేటి పట్టాలు రద్దు అయ్యాయని రెవెన్యూ అధికారులు అనడం చాలా దుర్మార్గమయిన విషయం. అయితే కొంతమంది రాజకీయ నాయకులు, ఆర్థిక బలం కలిగిన వారివి మాత్రం నేటికీ ఆన్లైన్ కొనసాగుతున్నాయి కానీ రెవెన్యూ అధికారులకు వారి ఆన్లైన్ ను తొలగించే బాధ్యత లేదా అంటూ ఆయన అన్నారు. నేటికీ పేదవాడు మా భూములు మాకు దక్కుతాయంటూ కొండంత ఆశతో ఎదురుచూస్తున్న నిరాశే మిగులుతుంది తప్ప వారికి భూములు మాత్రం అధికార యంత్రాంగం చూపడంలో పూర్తిగా విఫలమైందన్నారు. 2002, 2007, 2008 సంవత్సరాలలో అల్ల కొల్లలుగా బోగస్ ఆన్లైన్ లో ఉన్నాయి వీటి పైన అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ కార్యాలయంలో చాలా రికార్డులు కూడా తారుమారు అయ్యాయని వీటి పైన కూడా ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరారు. ఇప్పటికైనా అధికారులు పేదలకు పట్టాలకు హద్దులు చూపాలని కోరారు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ గారు భూ సమస్యల పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి 17 సంవత్సరాలుగా పరిష్కారం కానీ అసైన్మెంట్ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని

మండల ప్రజలు ఎమ్మెల్యే గారి మీద అనేక ఆశలు

పెట్టుకున్నారని ప్రస్తుత సమయంలో తమ భూములు తమకు దక్కుతాయన్న ఆశతో ఉన్నారని ఎమ్మెల్యే గారు మండలంలోని ప్రధానమైన ఈ సమస్య పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి పేదలకు న్యాయం చేయాలని వారు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గురు బ్రహ్మచారి, సోమిరెడ్డిపల్లి అరవింద్, గురయ్య లు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో వైయస్సార్ ఆ మహనీయుని జయంతి:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వైయస్ రాజశేఖర రెడ్డి వైయస్సార్ జయంతి ఆయన పేరు వినగానే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చే అంశాలు – ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర వాహన సేవ, 104 ఆరోగ్య సేవలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, అన్నీ సామాన్యుడి జీవితానికి సంబంధించి.

ఆయన ఆవిష్కరించిన పథకాలు ప్రజల జీవితాల్లో తీరని ముద్ర వేసాయి. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచింది.

వైయస్సార్ నేతృత్వంలో కాంగ్రెస్ విజయం:వైయస్సార్ 2003లో చేసిన పాదయాత్ర ఆయన ప్రజల మనసును గెలుచుకున్న ఘట్టంగా నిలిచింది. దీని ఫలితంగా 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తన నిస్వార్థ సేవా ధోరణి, అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందిన వైయస్సార్ 2009లో రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిచారు. కానీ అదే ఏడాది సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ ప్రజలను విషాదంలో ముంచింది.

రాజకీయ జీవితం ఓటమికి తావులేని నేత:వైయస్సార్ 31 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నడూ ఓటమిని చూసి చూసి లేరు. ఆయన 6 సార్లు ఎమ్మెల్యేగా 4 సార్లు ఎంపీ గా విజయం సాధించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలపై నిబద్ధతతో పనిచేసిన నేతగా ఆయనకు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది.

వైయస్సార్ చరిత్రలో ఒక వెలుగు బంగారంలా నిలిచిన నాయకుడు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు.

**అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం**

**అరకులోయ ఉదయం న్యూస్**



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం ఆధ్వర్యంలో మంగళవారం అరకులోయ మండల కేంద్రంలోని నాలుగూ రోడ్డు జంక్షన్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ ఎంపీ గుమ్మ తనుజ రాణి ,ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ డాక్టర్ కుంభ రవి బాబు , ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రా ,పాడేరు ఎమ్మెల్యే, వైకాపా అల్లూరి జిల్లా అధ్యక్షుడు మత్యరాస విశ్వేశ్వరాజు, మాజీ ఎంపీ గొడ్డేటి మాదవి , పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లీ భాగ్యలక్ష్మి , మాజీ జిసిసి చైర్మన్ స్వాతి రాణి , పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అరకు నియోజకవర్గానికి చెందిన మండల అధ్యక్షులు , ఎంపిపి లు , జెడ్పీటీసీ లు,ఎంపిటీసిలు, సర్పంచ్లు , వార్డు సభ్యులు , వైకాపా మండల నాయకులు , కార్యకర్తలు , పార్టీ శ్రేణులతో కలిసి దివంగత మహానేత వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి అందరినీ పంచి పెట్టారు. అనంతరం హాస్పిటల్ లో ఉన్న రోగులకు పండ్లు , పాలు , రొట్టెలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని వారు గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ , ఆరోగ్య శ్రీ ,108 సేవలు ,ఉచిత ఇందిరమ్మ గృహాలు , సంచలనాత్మక కార్యక్రమాలను అమలు చేసి అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి న్యాయం చేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాజకీయాల్లో వైయస్సార్ లాంటి నాయకుడు నీ చూడలేమని ఆయన లేని లోటును ఆయన తనయుడు ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భర్తీ చేస్తున్నారన్నారు.

# శిరగం పంచాయతీ లో వనం మనం కార్యక్రమం.

## స్థానిక సర్పంచ్ జన్ని కాంతమ్మ.

**/అరకులోయ ఉదయం న్యూస్:/**



మండలంలోని శిరగం పంచాయతీ ఎస్ తోకవలస గ్రామంలో స్థానిక సర్పంచ్ జన్ని కాంతమ్మ ఆధ్వర్యంలో ఎమ్ జి ఎన్ ఆర్ ఈ జి ఎ ద్వారా వనం మనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు ఆ గ్రామ వార్డు సభ్యులు రాము ,పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్ స్వాబి సహదేవ్, విఅర్పీ కిల్లో సుందర్ రావు ,సూపర్ సర్పంచ్ జన్ని చిరంజీవి ,అలాగే రైతులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ జన్ని కాంతమ్మ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం బారి నుంచి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రజలకు సూచించారు. కాలుష్యం కారణంగా అనేక దుష్ప్రభావాలు కలుగుతున్నాయని మనవంతు భాద్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రభుత్వం సైతం పర్యావరణ పరిరక్షణ కు కృషి చేస్తుందన్నారు. పచ్చదనంతో ఆహ్లాదకరం గా ఉంటుందని కాలుష్యం కొరల్లో నుంచి బయట పడ వచ్చన్నారు.



శ్రీశైలం ప్రాజెక్టు వద్ద గేట్లు తెరచి దిగువకు నీరు విడుదల చేసి పూజల అనంతరం కృష్ణమ్మను దర్శనం చేసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# గ్రామాలలో పొలంపిలుస్తోంది

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

ఈ రోజు చాగలమర్రి మండలంలోని నేలంపాడు మరియు పెద్దబోధనం గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో తీసుకోవలసిన సమగ్ర కలుపు నివారణ, ఎరువుల యాజమాన్యం మరియు సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అదే విధంగా ముఖ్యంగా కత్తెర పురుగు నివారణకు విత్తిన 20 నుండి 25 రోజుల పంటలో వేప నూనె పిచికారి చేయడం వలన గుడ్ల పొదగకుండా నివారించి పురుగును నివారించవచ్చును అని తెలిపారు. అన్నదాత సుఖిభవ పథకం కు సంబంధించి డి.కె.టి, ఇనాం మరియు రీసర్వే జరిగిన గ్రామాలలో పట్టా ఉండి ప్రభుత్వ భూమి క్యాటగిరిలో ఉండి అర్హత జాబితాలో లేని రైతులు మీ సంబంధిత వి.ఆర్.ఓ లేదా రైతు సేవా కేంద్ర సిబ్బంది దగ్గర పేర్లు నమోదు చేసుకోవాలని వారి జాబితా ప్రభుత్వ ఆదేశాల ప్రకారాం రేపటిలోపు సిద్దం చేసి కలెక్టర్ గారి ద్వారా పంపించాలని తెలియజేయడమైనది. అదే విధంగా వేరుశనగ మరియు పత్తి వేసిన రైతులు భీమా కొరకు తమ వాట ప్రీమియం ను చెల్లించి జులై 15 తేదీలోపు మీ దగ్గరలోని మీ సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఈ.ఓ లు గ్రామ ఉద్యాన సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.

# మృతదేహానికి నివాళులర్పించి కుటుంబానికి 5000 రూ ఆర్థిక సాయం

**అందచేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎర్వ సాయి యాదవ్.**

**ఉదయం న్యూస్ వనపర్తి**



రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశల మేరకువనపర్తి జిల్లా వనపర్తి మండల పరిధిలోని అప్పయీపల్లి కీర్యతాండకు చెందిన లావుడియా శ్యామల మృతి చెందిన తాండ వాసుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఏర్వ సాయి యాదవ్ మంగళవారం రోజున ఇంటికి చేరుకొని మృతి దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది మరియు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఎర్వ సాయి యాదవ్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబాద్ బాబా దేవాలయంలో ఈనెల 10న గురుపౌర్ణమి వేడుకలు..

**విజయవాడ - జులై 8:-**





కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఈ నెల 10వ తేదీ గురువారం... గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి జి వి ఎస్ పద్మావతి ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు.

ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీ చక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ ఋత్విక్ వరుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కళశాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతాయని ఆలయ చైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞాక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ పద్మావతి కోరారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద పేద రైతుల పొలాల్లో లక్ష ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్

**కర్నూలు, జూలై 08:-**

**జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల పెంపకం లక్ష్యం**

**జిల్లాలో ఈ రోజు వెయ్యి ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాం**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

ఉపాధి హామీ పథకం కింద పేద రైతుల పొలాల్లో లక్ష ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ లక్ష్యం కాగా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల పెంపకం లక్ష్యం గా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ లో భాగంగా మంగళవారం కర్నూలు మండలంలోని రుద్రవరం గ్రామంలో ఖాసిం అనే రైతు పొలంలో జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే మామిడి మొక్కలను నాటారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 6 వేల ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటల పెంపకం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని, అందులో భాగంగా తొలిరోజే కర్నూలు జిల్లాలో 1000 ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామన్నారు..వ్యవసాయ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో రైతులకు అధిక ఆదాయం సమకూరుతోందన్నారు. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 0.25 ఎకరాల నుంచి 5 ఎకరాల భూమి కలిగిన జాబ్ కార్డుదారులకు ఉద్యానవన పంటలు పెంచుకునేందుకు ఉపాధి హామీ కింది నిధులను మంజూరు చేస్తారన్నారు. ఆయా రైతుల పొలాల్లో వేసే మొక్కల రకాలను బట్టి రేటు, వాటికి వేసే ఎరువులు, నిర్వహణ వ్యయం తదితర ఖర్చులను ఉపాధి నిధుల నుంచి అందిస్తారని కలెక్టర్ తెలిపారు... అనంతరం కలెక్టర్ మామిడి మొక్కలను నాటుతూ అక్కడే ఉన్న రైతు ఖాసిం తో మాట్లాడారు..ఎన్ని ఎకరాల పొలం ఉంది, ఇంతకు ముందు ఏమి పంటలు సాగు చేశారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు..ఈ సందర్భంగా రుద్రవరం గ్రామంలో శ్మశాన వాటిక కొరకు ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. వెంటనే ప్రభుత్వ స్థలం గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు..కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి వెంకటరమణయ్య, డ్వామా ఏపిడి పద్మావతి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, ఎంపిడిఓ రఘునాథ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# విశ్వకర్మల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి

**ఉదయం న్యూస్**



రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని వడ్రంగులకు ఏర్పాటు చేయాలి. నోడల్ అధికారితో పాటు ఆ సంఘం నాయకులు సంయుక్తంగా అవసరమైన వస్తు ఉత్పత్తి రూపకల్పన చేస్తారు. ఆ జాబితాను ప్రభుత్వము పరిశీలిస్తుంది. గృహ సంబంధ నిర్మించబోయే పేదల ఇండ్లకు కావలసిన పనులన్నీ ఆ ఫెడరేషన్లకు ఇవ్వాలి. ఇనుము సంబంధిత విశ్వకర్మలకే అప్పగించాలి. ఎన్నో తరాలుగా కంచాలు, బిందెలు, కత్తులు వంటి పనిముట్లు చేసి విశ్వకర్మలు వారందరికీ చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నందుకు ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సులభంగా వస్తువులను తయారు చేయడానికి వారికి ప్రభుత్వం అవసరమైన శిక్షణ ఇవ్వాలి. విశ్వ కర్మలను ప్రోత్సహిస్తే వస్తు ఉత్పత్తిలో ఇక్కడే మినీ చైనాను సృష్టించవచ్చు. ఆలయాలలో చెవులు కుట్టించడం సందర్భాల్లో పలు కార్యక్రమాలకు విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వము నియమించాలని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు తెలుగుదేశం నాయకుడు మిలట్రీ సురేష్ అన్నారు. వారికి దేవస్థానాల జీతభత్యాలు చెల్లించాలి. గోల్డ్ అప్రైజర్స్ గా స్వర్ణకారులను నియమించాలి. సమస్యలను శాశ్వత దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలి. వస్తు ఉత్పత్తి ఉత్సాహం అందించినట్లు అవుతుంది. అది దేశ సంపదగా మారుతుంది. నూతన మార్పులకు చుట్టిన చంద్రన్న ప్రభుత్వం విశ్వకర్మల జీవితాలలో వెలుగులు నింపాలని మిల్ట్రీ సురేష్ ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

# సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం వాయిదా.

తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించాల్సిన వినాయక సాగర్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, దుకాణాల వేలం ను అనివార్య కారణాల వలన వాయిదా వేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని 1) వినాయక సాగర్ పార్కు నందు ప్రవేశ రుసుము వసూలు మరియు పార్కింగ్ రుసుము వసూలు చేసుకొనే హక్కులు కొరకు, 2) వినాయక సాగర్ పార్కులోని గేమ్ జోన్ నిర్వహణకు, 3) కరకంబాడి మెయిన్ రోడ్డులో బొంతాలమ్మ గుడి వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ లోని రెండవ అంతస్తు ప్రస్తుతము ఉన్న యథాస్థితిలో మరియు 4) ఇందిరా మైదానము లో గల స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు క్రీడాకారుల నుండి నెలసరి రుసుములు వసూలు చేసుకొనే హక్కు కొరకు సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం ను జూలై 9వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణముల వలన వేలం ను వాయిదా వేస్తున్నామని తెలిపారు.

# ఎపిలో ఆందోళన కలిగిస్తున్న ప్రమాదాలు

హైదరాబాద్: తెలుగు చలన చిత్రసీమలో ఏ పాత్రనయినా అవలీలగా పోషించి, మెప్పించ గలిగిన నటుల్లో దివంగత గుమ్మడి వెంకటేశ్వరరావుముందుండేవారు. ఆయన పోషించని పాత్ర లేదు. దశరథుడు, బలరాముడు, మహామంత్రి తిమ్మరుసు లాంటి బలమైన పాత్రలను అవలీలగా పోషించిన మహానుభావుడు గుమ్మడి. నేడు ఆయన జయంతి సందర్భంగా ఈ తరం ఆయన నటించిన పాత్రల గురించి తెలుసుకుంటే మంచిది. విలనిజంతో పాటు, తండ్రి పాత్రలకు ఆనే సాటి. రెంటిలోనూ పరకాయ ప్రవేశం చేసి ఏడిపించే సమర్థుడు ఆయన. ఆ రీవి, దర్పం చూసినా, ఆ గొంతులోంచి జాలువారే సుస్పష్టమైన తెలుగు పదాలు విన్నా ఇంకాసేపు ఆయన అలాగే తెరమీద కనబడితే బావుండుననే అనిపిస్తుంది. మాయాబజార్‌లో బలరాముడిగా అద్భుత నటన కనబర్చారు. తనకంటే వయసులో పెద్దవారైన హీరోలకు అనేక చిత్రాల్లో తండ్రిగాను, మామగాను నటించి, ఒక ముద్ర వేయించేసుకున్నాడు. నిజానికి ఆయన నటించిన ఏ చిత్రంలోనూ తన శరీరాకృతిని కోల్పోలేదన్న విషయాన్ని మనం చూడొచ్చు. చక్కని రూపంతో, కనీసం గుప్పెడు పొట్ట కూడా కనబడని అంత అందమైన తండ్రికి తనకన్నా పెద్దవారైన హీరోలు కొడుకులుగా నటిస్తూ వచ్చారు. ఎన్ఎఆర్,ఎన్టీఆర్ లాంటి వారికి తండ్రిగా, మామగా నటించిన ఘనత గుమ్మడిదే. పేద బ్రాహ్మడి వేషం వేసినా, రాజగురువుగా వేసినా ఆ పాత్ర గుమ్మడి చేయాల్సిందే. ఆయన నటనతో ఏడిపించేవాడు. సినిమా మాధ్యమానికి ఇంత శక్తి ఉంటుందా? ఇలా ఏడిపించగల ప్రతిభావంతమైన నటనను ఆయనకు ఏ దేవుడు ప్రసాదించాడన్న అనుమానమూ కలుగుతుంది.

# కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



సీఎం చంద్రబాబు నాయుడు శ్రీశైలం పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేసి జల హారతులు ఇచ్చిన. అనంతరం శ్రీశైలం డ్యాం గేట్లను విడుదల చేయడం జరిగింది... రైతు సంఘాల నాయకులతో ముఖాముఖి లో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

# నోటిదూల 'నల్లపరెడ్డి'...!?



కోవూరు మాజీ శాసనసభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి టిడిపి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారాన్ని రేపుతున్నాయి. వేమిరెడ్డి ప్రశాంతి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా ఆయన చేసిన వ్యాఖ్యలపై మహిళా సంఘాలు, ఇతర సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. తనకు ఓ పెళ్లైందని, తన భర్త చనిపోయిన తరువాత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పెళ్లి చేసుకున్నానని ఆమె బహిరంగంగానే ప్రశాంతిరెడ్డి ఒక సభలో చెప్పారు. భర్త చనిపోయిన మహిళ మళ్లీ పెళ్లి చేసుకోకూడదా..? అదే విధంగా ఆమెను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం, భార్యా భర్తల మధ్య అనుమానాలకు ఆస్కారం కల్గించే విధంగా మాట్లాడడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. భర్తను భార్య చంపేయాలని చూస్తోందని, ఇప్పటికే రెండుసార్లు ప్రయత్నం చేశారని ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యానించడం హేయమైన చర్యంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో పాటు ఆయన మహిళలందరినీ అవమానించారని, దీనిపై ఆయనపై కేసు నమోదు చేయాలనే డిమాండ్లు వ్యక్తం అవుతున్నాయి. కాగా నల్లపరెడ్డి ఇప్పుడే కాదు..గతంలో కూడా ఇదే విధమైన నోటి దూలను ప్రదర్శించేవారనే విమర్శలు ఉన్నాయి.

నెల్లూరు రాజకీయాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమారుడే ఈ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి. శ్రీనివాసరెడ్డి పంచాయితీ సమితి అధ్యక్షుడిగా పనిచేసి తరువాత గూడూరు నుంచి స్వతంత్ర ఎమ్మెల్యేగా 1972లో గెలుపొందారు. అనంతరం 1978లో కాంగ్రెస్ టిక్కెట్‌పై వెంకటగిరి నుంచి గెలుపొందారు. తరువాత ఎన్నికల నాటికి సినీనటుడు ఎన్టీఆర్ పార్టీని స్థాపించడంతో ఆ పార్టీలో చేరి కొవూరు నుంచి 1983,85ల్లో గెలుపొందారు. అయితే...ఎన్టీఆర్ మంత్రివర్గం నుంచి ఆయనను తప్పించినప్పుడు ఆయన టిడిపిని వదిలేసి సీనయ్య సేన అంటూ..ఒక పార్టీని స్థాపించి కొన్నాళ్లు నడిపారు. అయితే.. తరువాత 1989 నాటికి మళ్లీ కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అటువంటి రాజకీయ నేపథ్యం నుంచి వచ్చిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి 1994, 1999ల్లో టిడిపి తరుపున కోవూరు నుంచి విజయం సాధించారు. 2004లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఆ తరువాత 2009లో మళ్లీ టిడిపి నుంచే పోటీ చేసి గెలుపొందారు. అయితే..గెలుపొందిన వెంటనే ఆయన కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. అంతలోనే ఆయన చనిపోవడంతో జగన్ పంచన చేశారు. తన మద్దతుదారులతో జగన్ రాజీనామా చేయించినప్పుడు ప్రసన్నకుమార్‌రెడ్డి కూడా రాజీనామా చేసి వైకాపా తరుపున గెలుపొందారు. ఆ తరువాత 2014లో ఆయన టిడిపి అభ్యర్థి పోలంరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతిలో ఓడిపోయారు. 2019లో వైకాపా నుంచి గెలిచిన ఆయన మొన్నటి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతిలో ఘోరంగా ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అయిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి దాదాపు 54వేల మెజార్టీ లభించింది. దీంతో..అప్పటి నుంచి నల్లపరెడ్డి ఆమెపై నోరుపారేసుకోవడం మొదలుపెట్టారు. ఆమెను దూషించడం, వ్యక్తిత్వాన్ని కించపరచడం వంటి చర్యలకు పాల్పడ్డారు. అయితే..ఇన్నాళ్లూ

మౌనంగా ఉన్న ఆమె..ఆయన హద్దుదాటడంతో..తనదైన శైలిలో నల్లపరెడ్డికి జవాబు ఇచ్చారు. దీంతో ప్రసన్నకుమార్‌రెడ్డికి నోట మాటరావడం లేదు. తన ఇంటిపై దాడి చేస్తారా..? అంటూ హూంకరిస్తున్నారు. అయితే..తప్పుడు మాటలు మాట్లిడితే..ఇలానే ఉంటుందని నెల్లూరు ప్రజలు అంటున్నారు. చివరకు ఆయనకు స్వంత పార్టీ నుంచి కూడా మద్దతు లభించడం లేదు. ఆయన నోటి దూల తగ్గించుకుంటే మంచిదని ఆయన మద్దతుదారులు కూడా హితబోధ చేస్తున్నారు.





**నెల్లూరు జిల్లా పర్యటన ముగించుకుని తిరుపతి ఎయిర్ పోర్టుకు బయలుదేరిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబును ఆత్మీయంగా పలకరించేందుకు సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం, మనుబోలు వద్దకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**



# జలాలే మన సంపద..

**నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా**

**జూలై మొదటివారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం**

**రాయలసీమ రతనాలసీమ కావాలని మల్లన్నను ప్రార్థించా...ఆయన ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షం**

**సముద్రంలో కలిసే నీటిని రెండు తెలుగురాష్ట్రాలు వాడుకుంటే సస్యశ్యామలం**

**భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం**

**సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం**

**రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్**

**హామీలన్నీ అమలు చేస్తున్నాం...అభివృద్ధికి కులం, మతం ఆటంకిగా మారకూడదునీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం...గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల**

---

శ్రీశైలం, జూలై 8 :- 'పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

**నిండిన ప్రాజెక్టును చూస్తే మనసు ఆహ్లాదంగా ఉంది**

'నా జీవితంలో ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. జూలై నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలా మారిన శ్రీశైలం ప్రాజెక్టును చూస్తుంటే మనసు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలిసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జల హారతి ఇచ్చా. భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం. నీటితో రాయలసీమ జలాశయాలన్నీ కళకళ్లాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215 టీఎంసీల నింపొచ్చు. రోజుకు 17 టీఎంసీల చొప్పున వరద నీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ కూడా నిండింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు**

'భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద..జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం' అని అన్నారు.

**మరో వారంలో జీడిపల్లికి నీళ్లు**

'నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సాగు బాగుండాలంటే నీళ్లుండాలి. అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. ఒక్క సీమలోని ప్రాజెక్టులకే రూ.12,500 కోట్లు వెచ్చించాం. కానీ గత ప్రభుత్వం నా రాయలసీమ..నా రాయలసీమ అని కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక్క హంద్రీనీవాకే రూ.3,890 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. 11వ తేదీనే పంపులు ప్రారంభించి 15వ తేదీన జీడిపల్లికి నీళ్లు తీసుకెళ్తాం. సీమలోని సాగునీటి ప్రాజెక్టులపై పేటెంట్ హక్కు ఎన్డీయే ప్రభుత్వానిదే. హంద్రీనీవా, గాలేరు నగరి, గండికోట...ఇలా అన్ని ప్రాజెక్టులు మన ప్రభుత్వమే నిర్మించింది.' అని సీఎం గుర్తు చేశారు.

**రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి**

'నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది' అని సీఎం ఆకాంక్షించారు.

**పోలవరం వల్లే సీమకు నీళ్లు**

'2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా...గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి...ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం...ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు.' అని సీఎం వివరించారు.

**సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్**

'సీమకు ఏం చేయాలో నా వద్ద బ్లూ ప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా సీమలో రహదారి వ్యవస్థ ఉంది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చుతాం. గతంలో సీమలో జొన్నలు, సజ్జలు, రాగులు తినేవారు...ఎన్టీఆర్ వచ్చాక రూ.2లకే కేజీ బియ్యం ఇచ్చాక అందరూ తెల్ల అన్నంకు అలవాటు పడ్డారు. కానీ ఇప్పుడు ఆహారంలో మార్పులు వచ్చి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పండ్లకు మంచి డిమాండ్ వచ్చింది. దానికి అనుకూలమైన ప్రాంతం మన రాయలసీమ. గతంలో మన ప్రభుత్వం ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఇప్పుడు మళ్లీ 90 శాతం సబ్సిడీ అందిస్తున్నాం.' అని సీఎం అన్నారు.

**ఏ జిల్లాకు ఏం చేయాలో స్పష్టత ఉంది**

'ఎప్పుడూ లేని విధంగా సీమకు పరిశ్రమలు తరలి వస్తున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు అవుతున్నాయి. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీతో కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఏ జిల్లాకు ఏం చేయాలో నాకు స్పష్టత ఉంది. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, కాళహస్తి, కాణిపాకం, అహోబిలం, కడప దర్గా, మంత్రాలయం, పుట్టపర్తి వంటి ఆలయాలు మనకు పెద్ద ఆస్తులు. రాయలసీమలో ఆధునిక దేవాలయాలైన శ్రీశైలం ప్రాజెక్టు, జీడిపల్లి, పీఏబీఆర్, పెన్నార్, చాగల్లు, గండికోట, బ్రహ్మంసాగర్, భైరవానితిప్ప, గొల్లపల్లి, అడవిపల్లి, అవుకు, సర్వారాయసాగర్, మల్లెమడుగు, కండలేరు, సోమశిల వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. అన్ని రిజర్వాయర్లను నేను దేవాలయాలుగా భావిస్తున్నా. కోరికలు తీర్చమని, చల్లగా చూడాలని దేవుడికి పూజలు చేస్తాం. రిజర్వాయర్లకు, జలాశయాలకు కూడా పూజలు చేస్తే భూతల్లి కూడా చల్లగా ఉండి మన సంపదను పెంచుతుంది' అని అభిప్రాయపడ్డారు.

**పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం**

'ప్రాధాన్యతా క్రమంలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం. నదులు అనుసంధానం చేయాలి. వంశధార-పోలవరం, పోలవరం %-% బనకచర్లకు నీళ్లు రావాలి. అప్పుడు కృష్ణానదికి ఎక్కువ నీళ్లు రాకపోయినా కరవు ఉండదు. తెలుగుగంగ, కేసీ కెనాల్, ఎస్ఆర్బీసీ, నగరి గాలేరు, హంద్రీనీవా కింద ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలో 1,004 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం 554 టీఎంసీ నీళ్లు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్నాయి. మరో 450 టీఎంసీలు వస్తే రాష్ట్ర జలాశయాలన్నీ కళకళలాడతాయి. మన ఆదాయం పెంచుకోవడానికి మెట్ట పంటలు కూడా వేయాలి.' అని పిలుపునిచ్చారు.

**ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం**

'ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. ఆదాయాన్ని పెంచి సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తున్నాం. గత ప్రభుత్వానికి రూ.వెయ్యి పెంచడానికి 5 ఏళ్లు పట్టింది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తున్నాం. కిడ్నీ పేషంట్లకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. 204 అన్న క్యాంటీన్లు పెట్టాం. మరో 70 క్యాంటీన్లు ప్రారంభిస్తాం. అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదాన సత్రాలు ప్రారంభిస్తాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాము. రైతులకు కూడా అన్నదాత సుఖీభవ అందిస్తాం. మహిళలు జిల్లాలో ఎక్కడ తిరగాలన్నా ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు' అని ప్రకటించారు.

భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం

'సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అదనంగా ఇవ్వాలంటే నీటి సంపద పెంచుకోవాలి. సాగునీటి సంఘాలు, డ్వాక్రా, విద్యా కమిటీలు నేనే తీసుకొచ్చాను. రాష్ట్రంలో 6,047 సాగునీటి సంఘాలు, 267 పంపిణీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలున్నాయి. ఈ సంఘాలన్నింటితో త్వరలో అమరావతిలో సమావేశం నిర్వహిస్తాం. ఏం చేయాలో చెప్పి అధికారాలు, నిధులు సమకూర్చుతాం. చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, జలాశయాల నుంచి వచ్చే నీళ్లన్నీ వాడుకుంటాం. భూగర్భ జలాలు కూడా పెంచుకుని భూమిని కూడా జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు వెయ్యి అడుగులకు పడిపోయాయి. అందుకే సాగునీటికి సంఘాలకు బాధ్యతలు అప్పగించి పెంచేందుకు చర్యలు ప్రారంభిస్తాం' అని అన్నారు.

**ప్రజలే ప్రత్యక్ష దేవుళ్లు**

'రైతులు ముందుకొస్తే పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తాం. ఉత్పత్తి అయిన విద్యుత్తులో రైతులు వినియోగించుకోగా మిగిలింది ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. నేను తెచ్చే ప్రతి విధానం ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికే. జలాశయాలన్నీ నీళ్లతో నిండాలని, పుష్కలంగా నీరు అందుబాటులో ఉండాలని మల్లికార్జునస్వామిని కోరుకుంటున్నా. పరోక్షంగా వరాలు ఇచ్చేది దేవుడు...ప్రత్యక్షంగా సహకరించేది ప్రజా దేవుళ్లు. మంచి పనులకు కులం, మతం, ప్రాంతం అడ్డం రాకూడదు. ఏ ప్రభుత్వ విధానాల వల్ల మీకు మంచి జరుగుతుందో చూసుకుని మద్దతుగా నిలిస్తే మీ పిల్లల భవిష్యత్ బాగుంటుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఘనంగా సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఆరోగ్యశ్రీ కి మార్గదర్శి, వికలాంగుల పెన్షన్కు సూత్రధారి ఉద్యమ నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, తీన్మార్ మల్లన్న జిల్లా ఈ అధ్యక్షుడు విజయ్, ఈరోజు ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనతో ఉన్న సంబంధాల కారణంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుదానికి సికింద్రాబాద్ పార్శిగుట్ట లోని MRPS కేంద్ర కార్యాలయంలో ఆయన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ . ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ వనపర్తి లోని అఖిలపక్ష ఐక్యవేదికకు సంఘీభావం తెలిపారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నా దగ్గరకు రండి అని ఆప్యాయంగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో చరణ్, కృష్ణయ్య, రాము, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనికి చేశారు

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బోజన పంపిణీ ప్రదేశంలో శుభ్రంగా లేదని ఆలుగడ్డ కూర మాత్రమే వండారని మెనూ ప్రకారం సాంబారు చెయ్యలేదని ప్రశ్నించగా ఈ ఒక్క రోజే ఇలా జరిగిందని, రోజు పాటిస్తున్నామని ప్రిన్సిపల్ మరియు వంట సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. డైనింగ్ హాల్ ఉన్నా కూడా కిచెన్ షడ్ ముందు భాగంలోని విద్యార్థులకు భోజనం సరఫరా చేయవద్దని డైనింగ్ హాల్ లో భోజనం సరఫరా చెయ్యాలని తప్పనిసరిగా మెనూ పాటించాలని హెచ్చరించారు. విద్యార్థుల బోధన, మధ్యాహ్న భోజన విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ ఆదేశాలు హెచ్చరించారు. అంతకుముందు మండల సమాఖ్య భవనం లో స్టీల్ బ్యాంక్ ను పరిశీలించారు.అనంతరం కోహెడ మండలంలోని పలు వాగులలో ఇందిరమ్మ ఇళ్ల కు అని టోకెన్ లు తీసుకుని అక్రమంగా ఇసుక రవాణా వేరొక చోటికి మళ్లిస్తున్న ట్రాక్టర్ ను కలెక్టర్ గమనించగా అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని తహసిల్దార్ లను ఆదేశించారు. మండల పోలీస్ అధికారులు, తహసీల్దార్లు అక్రమ రవాణా చేస్తున్నా ఇసుక ను అడ్డుకోవాలని అసలైన ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ఇసుక అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## సచివాలయం సిబ్బందికి వీడ్కోలు పలికిన గ్రామ సర్పంచ్

**ఉదయం న్యూస్:**



సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలకు తమ సేవలను అందించి బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి మరియమ్మ, పంచాయతీ కార్యదర్శి శాంతయ్య ఆధ్వర్యంలో సిబ్బందికి ఘనంగా సన్మానం చేసి సత్కరించారు. గ్రామ ప్రజలు సిబ్బంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా విచార వ్యక్తం చేశారు. గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వేళలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించేవారు. అలాంటి సిబ్బంది బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మిఠాయిలు పంచడం జరిగింది. సచివాలయ సిబ్బంది భావన, కళ్యాణి, విజయ రాణి, జ్యోతి ఎస్తేర్, శిరీష రాణి, రోహిత్, వంశీధర్, నితిన్, లోకేష్, అశోక్, అమీర్ సొహైల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయండి.

**కౌతాళం ఉదయం న్యూస్::**



శ్రావణమాసం ఉత్సవాలకు భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. మంగళవారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో 2025 శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ ప్రాంతంలో జరుగుచున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... జూలై 25 నుండి ఆగస్టు 23 వరకు జరిగే శ్రావణమాస ఉత్సవాలకు ఊరుకుంద ఈరన్న స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్, పార్కింగ్, బారికేడ్లు, బస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవ సమయంలో ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ జరగాలి.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**బేతంచర్ల, ఉదయం న్యూస్: బేతంచర్ల**

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బుగ్గన నాగభూషణం రెడ్డి, మూర్తూ జావలి, కాజా, బాబు రెడ్డి, పిట్టల జాకీర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు నివాళులర్పించారు. అదేవిధంగా పాత బస్టాండ్ నుండి బైక్ ర్యాలీతో వెళ్లి కొత్త బస్టాండులో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అదేవిధంగా బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ లో ఉన్న శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లను అందించారు. అనంతరం మధ్యాహ్నం ఆస్పత్రిలోని రోగులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో గురుపూజ మహోత్సవాలకు ఆహ్వానం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధిఆషాడ మాసం లో వస్తున్న గురుపూర్ణిమ సందర్భంగా**

10 వ తేదీ గురువారం వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో జరుగు గురు పూజోత్సవాలకు లిపూర్వ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వసంత వెంకటేశ్వర స్వాముల వారి శిష్యులు,భక్తులు, విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారి కరుణా కటాక్షములకు పాత్రులు కావాలని, దివంగత మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి సతీమణి మారుతి మహాలక్ష్మి గారు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.వీరబ్రహ్మేంద్ర స్వాములవారి వారసులలో మొట్టమొదటగా సంస్కృత భాష %ఉ% వేద విద్య చదువుకున్న పూర్వ మఠాధిపతి గారిచే తదుపరి మఠాధిపతిగా నామినేట్ కాబడిన గోవిందస్వామి వారి 19 వ జన్మదినం కూడా అదే రోజు రావడం, భక్తులు , శిష్యులు ఆనందించవలసిన విషయమని మారుతి మహాలక్ష్మి గారుచెప్పారు.గోవింద స్వామి వారు, గురుపూజ గురు శిష్య పరంపర గురించి ఇచ్చే ప్రవచనం భక్తులు అందరు విని,



ఆచరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆమె కోరారు.గోవింద స్వామి, వేద విద్యలో శిక్షణ పూర్తి చేసుకొని, భగవద్గీత, పతంజలి యోగ శాస్త్రం , అష్టావధానంలలో, శిక్షణ పొందారని ఆమె అన్నారు.

**పూర్వ మఠాధిపతి గారు**

నా మొదటి నలుగురు కొడుకులకు, మఠం యొక్క ఆధ్యాత్మిక చింతన లేదని, వేదాంత శాస్త్రంలో ప్రాథమిక పరిజ్ఞానం లేదని, మఠం యొక్క సాంప్రదాయంలో గాని, ఆచార వ్యవహారాలలో కానీ లేరని, వారికి పరిపాలన అర్హత ఏమాత్రం లేదని భావించా 5వ కొడుకైన లిగోవింద స్వామి, హిందూ మత సాంప్రదాయంలోను, వేద శాస్త్రంలో ప్రాథమిక పరిజ్ఞానం కలిగి , మఠం యొక్క సంప్రదాయ పరిజ్ఞాన నిమిత్తము, నా వద్ద సరైన శిక్షణ కూడా పొందుతూ ఉన్నారని దివంగత మఠాధిపతులు చెప్పినట్లు ఆయన భార్య మారుతి మహాలక్ష్మి తెలిపారు .వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆత్మ ప్రబోధం ప్రకారం, అతనిని నియామకం చేసానని,ధార్మిక పరిషత్ కు 2018 లోనే చెప్పారనీ స్వామి భార్య మారుతి మహాలక్ష్మి చెప్పారు. మఠాధిపతి అంశం చాలా సున్నితమైన అంశమని దీనిపైన ఎవ్వరు ఎటువంటి అపోహలు పెట్టుకొని దానిపైన అనవసరమై నటువంటి రాద్ధాంతం చేయవద్దని ఆమె భక్తులకు ప్రజలకు పిలుపునిచ్చారు అలాగే 2018 లో ఆనాడే గోవిందస్వామి అన్ని రకాల అర్హుడు లాగా తనకు అనిపిస్తున్నాడని తన భర్త దివంగత పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారు తను రాసినటువంటి వీలునామాలో స్పష్టంగా పేర్కొన్నారని ఆ పత్రాన్ని ఆనాడే స్థానికంగా ఉన్న పోస్ట్ ఆఫీస్ నుంచి రిజిస్టర్ పోస్ట్ చేశామని ఆమె తెలియజేశారు కాబట్టి కొందరు మా కుటుంబంలో ఉన్న వ్యక్తుల మధ్య కుట్రలు కుయుక్తులు పన్నుతున్నారని ఇటువంటి వాటిని ఏమాత్రం నమ్మవద్దని ఆమెతో పలికారు.

## కరీంనగర్ లో జరిగిన జోనల్ లెవెల్ పోలీస్ డ్యూటీ మీట్లో మెదక్ కు 10 పథకాలు!!

**మెదక్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాష్ట్ర స్థాయి పోటీలో కూడా ఉత్తమ ప్రతిభ కనభరచాలిజిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు సోమవారం పథకాలు సాధించిన సిబ్బందికి ఘనంగా సన్మానించారు.

వచ్చే నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కు సెలెక్ట్ కావాలని జిల్లా ఎస్పీ అన్నారు.మెడల్ సాధించిన సిబ్బందికి రివార్డ్ మంజూరు చేశారుయాక్సెస్ కంట్రోల్ విభాగం లో పోలీస్ కానిస్టేబుల్ దుర్గ ప్రసాద్ మరియు పోలీస్ కానిస్టేబుల్ సిద్ధి రాములు ఇద్దరికి బంగారు పథకం వచ్చింది.

ఏఎస్ సి గ్రౌండ్ సెర్చ్ ఈవెంట్ విభాగంలో ఏ ఆర్ హెచ్ సి రవీందర్ మరియు పీసీ నర్సిములు రెండవ స్థానంతో వెండి పథకం వచ్చింది.

కంప్యూటర్ అవేరేన్స్ విభాగం లో పీసీ సతీష్ రావు మొదటి స్థానం పొంది బంగారు పథకం వచ్చింది.

అదేవిధంగా కంప్యూటర్ ఆటోమేషన్ విభాగం లో కూడా మూడవ స్థానం సాధించారు.

సైంటిఫిక్ ఎయిడ్ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ విభాగంలో పీసీ అశ్వాక్ మూడవ స్థానం సాధించారు,

ఫోటో గ్రఫీ మరియు వీడియో గ్రఫీ విభాగం లో పీసీ శ్రీధర్ గౌడ్ రెండిటిలో మొదటి స్థానం సాధించి 2 బంగారు పథకాలు కైవసం చేసుకున్నారు.

ఫోటో గ్రఫీ మరియు వీడియో గ్రఫీ విభాగం లో పీసీ శ్రీధర్ రెండిటిలో రెండవ స్థానం సాధించి 2 వెండి పథకాలు సాధించేను.

డాగ్ స్క్వాడ్ నార్కో టిక్ విభాగం లో పీసీ శ్రవణ్ కుమార్ మూడవ స్థానం పొందేను.


ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ సంగుపోవు మహేందర్, మరియు ఏఆర్ డియస్పి రంగా నాయక్ మరియు ఆర్ ఐ శైలందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నరసన్న పల్లె, గుండాపురం దళితుల భూ సమస్యను పరిష్కరించాలి:- సిపిఐ

**ఏళ్ల తరబడి తిరిగిన సమస్య పరిష్కరించని రెవెన్యూ అధికారులు**

**సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మండలంలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీలోని నరసన్న పల్లె, చౌదరివారిపల్లె పంచాయతీలోని గుండపురం గ్రామాల ఎస్సీ మాదిగలకు భూములు చూపడం లో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కు బాధితులతో కలిసి అర్జీ లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2007 సం" లో సోమిరెడ్డిపల్లె రెవెన్యూ పొలంలో దాదాపు 253.80ఎకరాలు ఎస్సీ,ఎస్టీ,బిసి లకు కేటాయించి పట్టాలు ఇవ్వడం జరిగింది అందులో కొంతమందికి భూములు చూపించారు. నరసన్న పల్లె ఎస్సీ కాలనీకి చెందిన 120 మందికి పట్టాలు అయితే ఇచ్చారు కానీ భూములు చూపించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగిన వారికి రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప భూములు చూపించలేదని వారన్నారు. ఈమధ్య కాలంలో మఠంలోని స్మశాన వాటికలో ఆక్రమణలు తొలగించి అక్కడ ఉన్న వారిని ప్రత్యామ్నాయంగా ఎస్సీల భూముల్లో చేసుకోండి అని రెవెన్యూ అధికారులు అనడం బాధాకరం. స్మశాన వాటికను ఆక్రమించడమే నేరం. అలాంటివారిపై చర్యలు తీసుకోకపోగా ఎస్సీల భూముల్లోకి పంపడం దుర్మార్గమని ఆయన అన్నారు 2007లో అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలను నోటీసులు లేకుండా ఏ విధంగా బ్లాక్ లో పెడతారని వారు ప్రశ్నించారు. దయచేసి జిల్లా కలెక్టర్ చొరవచేసి ఎస్సీలకు కేటాయించిన పట్టాలకు సంబంధించిన భూమిలో హద్దులు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా చౌదరివరిపల్లె రెవెన్యూ పొలం గుండాపురం ఎస్సీ లకు పట్టాలు ఇచ్చి భూమి చూపించారు. అక్కడ కొంతమంది భుకాబ్జాదారులు వాళ్ల భూమి సైతం ఆక్రమించుకొని ఆన్లైన్ చేపించారు. రెవెన్యూ అధికారులను హక్కుదరులు ఇదేమని అడిగిన కూడా రెవెన్యూ అధికారులు స్పందించలేదు.అప్పటి కలెక్టర్ ఆర్డరు సైతం లెక్కచయకుండా రెవెన్యూ అధికారులకు వంతపాడారు.ఈరెండు గ్రామాల ప్రజలకు వారి భూములను వారికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూబాధితుల పక్షాన సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సోమిరెడ్డి పల్లె నారాయణ, చేజర్ల రవి, ఆశ వర్కర్ రానెమ్మ, సోమిరెడ్డి పల్లె మరియు గుండపురం ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందని, ప్రైవేట్ పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేరడం ఇందుకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

మానకొండూరు మండలం లింగాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి పేరెంట్స్ కచ్చితంగా హాజరు కావాలని అన్నారు. అప్పుడే పిల్లల చదువు తీరును తెలుసుకోవచ్చని, ఉపాధ్యాయులతో మాట్లాడి మరింత మెరుగుపరచవచ్చని అన్నారు. ఐదవ తరగతి లోపు విద్యార్థుల పట్ల అత్యంత శ్రద్ధ అవసరమని, ప్రభుత్వ పాఠశాలలో ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లింగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు వివిధ ప్రైవేటు పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో చేరడం గొప్ప విషయం అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ గ్రామంలో ఐదేళ్లు నిండిన అంగన్వాడి చిన్నారులు మొత్తం మంది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరడం, ఏడవ తరగతి పూర్తి చేసిన నూరు శాతం విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేరడం పట్ల కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసే వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానల్ ద్వారా తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా విధానాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. రెండవ తరగతి విద్యార్థినిని ఒడిలో కూర్చుండబెట్టుకొని న్యూస్ పేపర్ చదివించారు. పలువురు విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకున్న అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో తీసుకున్న చర్యల పట్ల అభినందించారు.

ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ మధుసూదన్, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ జియ్యంగార్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన:

మానకొండూరు మండలం లింగపూర్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు తాళ్ల భాగ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం వేగంగా పూర్తి చేసుకోవాలని, దశలవారీగా సొమ్ము జమ చేయిస్తామని అన్నారు. లబ్ధిదారు ఇల్లు బేస్మెంట్ లెవెల్ పూర్తవుతున్నందున లక్ష రూపాయలు జమ చేసేలా తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరలక్ష్మి, తహసిల్దార్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# బద్వేల్‌లో వైయస్సార్ 76వ జయంతి వేడుకలు

బద్వేలు ఉదయం ప్రతినిధి

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళవారం బద్వేలులో పలు సేవా కార్యక్రమలు అందులో భాగంగా ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంనందు అన్నదాన కార్యక్రమం పండ్లు పలహారములు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బద్వేలు మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి , మాజీ కుడా చైర్మన్ సింగ సాని గురు మోహన్, వైఎస్ఆర్సిపి నాయకులు ఎద్దారెడ్డి, గానుగపెంట రమేష్ బాబు తదితర బద్వేల్ పట్టణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.





## రంగనాయక సాగర్ పంప్ హౌస్ ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి పరిశీలించారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

అండర్ టన్నెల్ ద్వారా ప్రయాణించి పంప్ హౌస్ ని చేరుకోగా రంగనాయక సాగర్ డిఇ చంద్రశేఖర్ పంపు హౌస్ లోని అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ కు చూపించి కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన రంగనాయక సాగర్ రిజర్వాయర్ మరియు పంప్ హౌస్ వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. రిజర్వాయర్ లోకి వాటర్ పంపింగ్ స్థలాన్ని చూపించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రంగనాయక సాగర్ గెస్ట్ హౌస్ ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# మామిడికీ మద్దతు ధర ఎంతో ఆదర్శనీయం

రాయచోటి, జులై 08:(ఉదయం ప్రతినిధి)



తోతాపురి మామిడి రైతులకు మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. మంగళవారం మామిడికి మద్దతు ధర విషయమై కలెక్టర్ ఉన్నతాధికారులతో పాటు వ్యవసాయ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తోతాపురి మామిడి సేకరణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై మాట్లాడుతూ.మన రాష్ట్ర ప్రభుత్వం తోతాపురి మామిడి సేకరణ ప్రారంభించటానికి చాలా కాలం మునుపే కిలోకు రూ. 4/- మద్దతు ధరను ప్రకటించిందని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సేకరణకు ముందు అనేక సమీక్ష సమావేశాలు నిర్వహించి, రోజువారీ ప్రాతిపదికన నివేదికలను రూపొందించారన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు 20 ప్రాసెసింగ్ యూనిట్లకు అదనపు మొత్తం సేకరణ ప్రయోజనం కోసం టాప్ అప్ నగదును ఇచ్చాయని పేర్కొన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం హెక్టారుకు సేకరణ పరిమితి విధించలేదని పేర్కొన్నారు. రైతు పండించే మొత్తం విస్తీర్ణంలో ఎటువంటి పరిమితిని మన రాష్ట్ర ప్రభుత్వం విధించలేదని తమ దిగుబడి మొత్తాన్ని అమ్ముకునే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం లీజుకు తీసుకున్న రైతులకు కిలోకు రూ. 4/- చొప్పున రైతులకు మద్దతు ఇచ్చిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కర్మాగారాలు/ర్యాంపులు/మండీలలో సేకరణ ప్రక్రియను పర్యవేక్షించడానికి ఉద్యానవన అధికారులు, వ్యవసాయ అధికారులు మరియు క్షేత్ర స్థాయి సిబ్బందితో జిల్లా వారీగా బృందాలను ఏర్పాటు చేశారని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం, పంటలను సక్రమంగా కోయడానికి మండలాలను ప్రాసెసింగ్ యూనిట్లకు మ్యాపింగ్ చేయడం వంటి ఎన్నో చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. సేకరణ కేంద్రాలలో నిబంధనలలో భాగంగా మన రాష్ట్ర ప్రభుత్వం టోకెన్ వ్యవస్థ, పబ్లిక్ అడ్రస్సింగ్ వ్యవస్థలను ఉపయోగించి వ్యవస్థీకృత పద్ధతిలో సేకరణ, అన్‌లోడ్ స్థితిని ప్రకటించడం మరియు పొడవైన క్యూలు ఉన్న 4 ప్రధాన సేకరణ కేంద్రాలలో ఆహారం, స్నాక్స్ మరియు నీటిని అందించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ మద్దతును ఆగస్టు 2025 వరకు అమలు చేయాలని నిర్ణయించిందని, చివరి మామిడికాయ వరకు సేకరణకు కట్టుబడి ఉందని తద్వారా రైతులకు ఇబ్బందులు కలగకుండా చేపట్టిందన్నారు. రైతులకు మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శనీయమని ఎన్నో రాష్ట్రాలు ఇటువంటి చర్యలు ఏవి చేపట్టలేదన్నారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వీరబల్లి మండలం పొంగిమల్లు గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పండ్ల మొక్కలను నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ పథకం కింద ఆర్. చంద్రశేఖర్ రెడ్డి రైతు పొలంలో కలెక్టర్ నిమ్మ చెట్లు నాటి రైతులను, ఉపాధి శ్రామికులను ప్రోత్సహించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకాన్ని చేపట్టడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు, గ్రామీణులకు ఉపాధి లభిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం కింద రైతుల పొలాల గట్లతో పాటు ఖాళీగా ఉండే ప్రదేశాలలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి ఉపాధి శ్రామికులకు వంద రోజుల పని దినాలు కల్పించాలని కలెక్టర్ డ్వామా అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 5 వేల ఎకరాల్లో మొక్కలు నాటాలన్న లక్ష్యంలో భాగంగా మంగళవారం రోజున 1500 ఎకరాల్లో ఉపాధి శ్రామికులచే మొక్కలు నాటించడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా మామిడి, జీడి మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, తైవాన్ జామ, కొబ్బరి, సపోటా, చింత నేరేడు, అంజీరా, అవకాడో, గులాబీ, మల్లె తదితర మొత్తం 20 రకాల పూలు మరియు పండ్ల మొక్కలను ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్న కాలు రైతుల పొలాల్లో నాటేందుకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం కల్పిస్తున్నదన్నారు. ఈ అవకాశాన్ని ఉపాధి శ్రామికులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పండ్ల, పూల తోటలను పెంచుకోవడం వలన రైతులకు అభివృద్ధి చెందుతారని, రైతుకు నికర ఆదాయం వచ్చే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. మామిడి ఒకటే కాకుండా వివిధ రకాల పండ్ల మొక్కలను రైతులు పెంచుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని దినాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి, ఏపీడి, తాసిల్దార్, ఎంపీడీవో, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.లివ్యవసాయ శాఖ

ఖరీఫ్ 2025 పంటల బీమాకు సంబంధించిన గోడ పత్రిక మరియు కర పత్రికలను జిల్లా కలెక్టర్ శ్రీ. శ్రీధర్ చామకూరి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ. ఆదర్శ్ రాజేంద్రన్ విడుదల చేయడము జరిగింది.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 గాను ,ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద వరి, కంది పంటలు మరియు పునర్ వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద వేరుశెనగ, టొమోటో, అరటి పంటలు నోటిపై కాబడినవి. కావున రైతులు పంటల బీమా పథకం ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పంటల బీమా చేసుకోవడానికి వరి పంటకు ఎకరానికి 840/- రూపాయలు, మరియు కంది పంటకు ఎకరానికి 300/- రూపాయలు, వేరు శెనగ ఎకరానికి 560/- రూపాయలు, టమోటా పంటకు 1600/- అరటి పంటకు 3025/- ప్రీమియం చెల్లించాలి.బ్యాంకులో పంట రుణం తీసుకున్న రైతులు విడిగా ప్రీమియంచెల్లించవలసిన అవసరం లేదు.బ్యాంకు లోను తీసుకోని రైతులు మీ సేవా కేంద్రములో ప్రీమియం చెల్లించాలి.పంటల బీమా పథకం పొందడానికి ప్రీమియం చెల్లించిన రైతులు బ్యాంకు రుణం పొందిన రైతులు ఖచ్చితంగా e పంటలో నమోదు చేసుకోవాలి అని జిల్లా వ్యవసాయ అధికారి జి.శివన్నారాయణ తెలిపారు

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్.

## ఇంటింటికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు

బద్వేలు ఉదయం ప్రతినిధి



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 7 వ రోజు మంగళవారం ఉదయం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డు సురేంద్రనగర్ లో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. అలాగే ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రెడ్డి గారు, కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి , బద్వేల్ మునిసిపాలిటీ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని వైఎస్ఆర్



ఉదయం న్యూస్ శిరివెళ్ల

శిరివెళ్ల (వెంకటాపురం) మహానేత పేదల పెన్నిధి సంక్షేమ ప్రదాత దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేశారని శిరివెళ్ల మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కందుల మల్లీశ్వరి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటాపురం గ్రామంలోని వైయస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి జయంతి ఉత్సవాల సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. అభివృద్ధి,సంక్షేమంతో తెలుగు ప్రజల గుండెలోగూడు కట్టుకున్న మరపురాని మహానేతడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు అనిజయంతి సందర్భంగా వారికి ఘనంగానివాళులు అర్పించినట్లు సర్పంచ్ కందుల ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు.

ఉదయం న్యూస్ వనపర్తి



బుద్ధారం ఎడమ కాలువ, కూడి కాలువ, జాగిర్ధర్ కాలువ నుంచి వచ్చే నీరు ఆయకట్టుకు సరిపోడం లేదు ఏదుల నుంచి KLI కి లింకు కెనాల్ ఏర్పాటుజంగమయ్యపల్లి ఈదుల చెరువుకు అనుసంధానం78 కోట్ల రూపాయలతో బుద్ధారం స్టేజ్ టు రిజర్వాయర్ ఏర్పాటుగొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం

D8, D5 వెడల్పు పెంచేందుకు ఆదేశాలు ఎల్లూరు పంప్ హౌస్ లోని మోటార్లను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, రాజేష్ రెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డిలులిరానున్న కాలంలో వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణబద్ధమై ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుమంగళవారం ఎల్లూరు పంప్ హౌస్ వద్ద ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల మోటార్లను రాష్ట్ర మంత్రి, జూపల్లి కృష్ణారావు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మోటార్లను ప్రారంభించారుఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ...పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల వలన వనపర్తి నియోజకవర్గం లోని ఏ ఒక్క సాగునీరు అందడం లేదనిఏదుల రిజర్వాయర్కు సంబంధించి లింకు కెనాల్లు నేటి వరకు పూర్తి కాలేదన్నారుబిగత %BRS% నాయకులు పాలమూ90 శాతంరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తయిందని 10% పూర్తిచేస్తే సాగునీరు అందించవచ్చునని అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారుఏదుల రిజర్వాయర్ నుంచి వనపర్తి నియోజకవర్గం పరిధిలోని KLI కెనాల్ కు లింకు కాలువలను ఏర్పాటు చేస్తే సాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుత్వరలోనే నియోజకవర్గ పరిధిలోని 78 కోట్ల రూపాయలతో బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అదేవిధంగా డి 8, %D% 5 కాలువలను వెడల్పు చేసేందుకు నివేదికలు తయారు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుకార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు ప్రజల గుండెల్లో రాజన్న ముద్ర : ముడి మేళ నాగ కుమార్ రాజ్

ఉదయం న్యూస్ శిరివెళ్ల



శిరివెళ్ల :- మండల కేంద్రంలోని కాపు పేటకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాపు సామాజిక నేత నాగ కుమార్ రాజ్ మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఘనంగా నివాళులు అర్పించారు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ లో తేదీలు మారవచ్చు కానీ... తెలుగు ప్రజల గుండెల్లో రాజన్న ముద్ర మారదని అన్నారు.మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి 76వ జయంతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి ఒక పండుగ దినం లాంటిదని ముడి మేళ బ్రదర్స్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముడిమేళ సందీప్ రాయల్ శిరివెళ్ల..

# ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్



కొత్త సంవత్సరం లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మించాలి 76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి చర్యలు.

వేములవాడ అగ్రహారం వద్ద గల శ్రీ ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అగ్రహారం వద్ద గల శ్రీ ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇల్లు కట్టుకొని ఖాళీ ఫ్లాట్స్ ఉన్నవారికి స్పెషల్ కోటా కింద 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేశామని, వీటిలో వేములవాడ నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇప్పటికే పంపిణీ చేశామని, స్పెషల్ కోట కింద మిడ్ మానేరు నిర్వాసిత గ్రామాల ప్రజలకు నేడు 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, మరో 3 వేల ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ విచారణలో ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలో మిగిలిన వారికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.

వేములవాడ అర్బన్ ప్రాంతంలోని ముంపు గ్రామాల రిజర్వాయర్ నిర్వాసితులకు తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితుల శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఆ దిశగా మనమంతా సంయుక్తంగా పని చేయాలని అన్నారు. భారత దేశంలో ఎక్కడ కూడా పేదలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఖర్చు చేయడం లేదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే పెద్ద ఎత్తున పేదలకు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.

76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ప్రస్తుతం జరుగుతుందని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు.

ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.

వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయన హయాంలో ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డుల జారీ చేస్తున్నామని అన్నారు.

## తండ్రికి నివాళులు అర్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన సందర్భంగా ఇడుపులపాయలోని వైయస్సార్ సమాధి వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తో, వైయస్సార్ సిపీ అగ్ర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మేళ్ళవాగులో భర్త చేతిలో భార్య హతం

**వినుకొండ, (బొల్లాపల్లి) ఉదయం న్యూస్, జూలై 08 :**




పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం మేళ్ళవాగులో భార్యను కడతేర్చిన భర్త కడ తీర్చిన సంఘటన. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం బొల్లాపల్లికి చెందిన గంగనబోయిన వెంకటేశ్వర్లుకు 20ఏళ్ల క్రితం మేళ్లవాగుకు చెందిన కృష్ణకుమారితో వివాహమైంది.

కొద్ది రోజులకు దంపతుల మధ్య గొడవలు తలెత్తడంతో మేళ్లవాగులో అత్తింటి వద్దే కాపురం ఉంటున్నారు. వారికి ఇద్దరు పిల్లలున్నారు. సోమవారం పొలం వెళ్లిన భార్యాభర్తలు తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయం పిల్లలు స్థానికులకు తెలపగా కొందరు గ్రామపెద్దలతో కలసి పొలం వెళ్లిచూడగా ఓ చెట్టు కింద ముఖంపై కత్తితో నరికిన గాయాలతో పట్ట కప్పి ఉన్న కృష్ణకుమారి మృతదేహం ఉంది.

చుట్టుపక్కల వెతికినా భర్త వెంకటేశ్వర్లు ఆచూకీ లేకపోవడంతో అతనే దారుణానికి ఒడిగట్టాడన్న అనుమానంతో బండ్లమోటు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సీఐ ప్రభాకర్ రావు, ఎస్సై బాలకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఘటన జరిగిన తర్వాత నుంచి భర్త అజ్ఞాతములోకి వెళ్లిపోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# అమరవీరుల స్తూపం ఆవిష్కరణ

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఆలేరు గ్రామం లో అమరవీరుల స్తూపం ఆవిష్కరణలో పాల్గొన్న వనపర్తి జిల్లా tjs అధ్యక్షులు ఖాదర్ పాషా. పాల్గొన్నారు...

.నాగర్‌కర్నూల్ జిల్లా, తెలకపల్లి మండలం ఆలేరు గ్రామంలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టి.జె.ఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కి మరియు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకున్న రాజేశ్వర్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలంగాణ సంస్కృతి చైర్మన్ విమలక్క అందరికీ ప్రజలు ఘన స్వాగతం పలికిన ..

తెలకపల్లి మండలం ఆలేరు గ్రామంలో జరిగిన అమరవీరుల స్తూపం ఆవిష్కరణలు పాల్గొన్న తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్బాషా.

రాజారాం ప్రకాష్. ఉద్యమం నాయకులు యాదగిరి సీనియర్ జర్నలిస్టులు రవికుమార్

తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకై అందరం కృషి చేద్దాం.

**ఉదయం న్యూస్ వనపర్తి**



అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు ఉపయోగపరమైన ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలను ఆదుకున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు, ఆయా మండలాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మరుపురాని మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఘన నివాళులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



. ఎమ్మిగనూరు పట్టణంలో దివగంత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జయంతిని,మాజీ పార్లమెంటు సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆధ్వర్యంలో పట్టణంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పాలాభిషేకం,పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా నివాళు లర్పించారు

అనంతరం స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ప్రభుత్వ వైద్యశాలలో 100 మంది రోగులకు పాలు,బ్రెడ్ ,పండ్లు,పంపిణీ కార్యక్రమం, వైయస్సార్ సర్కిల్లో దివ్యాంగులు మానసిక పాఠశాలలో మరియు శివన్న నగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో దాదాపు 200 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం, బీసీ హాస్టల్ పేద విద్యార్థులకు 200 మందికి బెడ్ సీట్స్ పంపిణీ చేశారు.

మాజీ పార్లమెంటు సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, పార్టీ నాయకుల బుట్టా శివనీలకంఠ గారు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జన్మమోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయినాడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ, మండలాల, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఇమ్మ్యునైజేషన్ అధికారి.చట్టు కమల కుమారి

**/అరకులోయ ఉదయం న్యూస్/**

అరకులోయ మండలం మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ చట్టు కమల కుమారి సందర్శించారు సీజనల్ వ్యాధులపట్ల గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు తగు జాగ్రత్తలు పాటించాలని మన పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలం మలేరియా టైఫాయిడ్ రోగాలు సోకకుండా అగు జాగ్రత్తలు తీసుకోవాలి ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు మాడగడ పీహెచ్ సి సమస్యలు అడిగి తెలుసుకున్నారు రికార్డులు తనిఖీ చేశారు కార్యక్రమంలో మాడగడ పీహెచ్ సి డాక్టర్ ఉదయ్ ప్రశాంత్ హెల్త్ ఎడ్యుకేటర్ .భద్రయ్య హెల్త్ విజిటర్ మంజుల రాధమ్మ హెల్త్ సూపర్వైజర్లు రామారావు హెల్త్ అసిస్టెంట్ చట్టు చిన్నబాబు ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు.... ఎమ్మిగనూరు కాంగ్రెస్

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



. ఎమ్మిగనూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు, కాంగ్రెస్ ముద్దుబిడ్డ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జన్మదిన వేడుకలు.. ర్యాలీగా వెళ్లి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారూ. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కసిం వలి, ఎన్ ఎస్ యు ఐ. జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీలో అనేక పథకాలు అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారికి దక్కుతుందని తెలిపారు . ఆరోగ్యశ్రీ ,రైతు రుణమాఫీ ఫీజు రియంబర్స్మెంట్ 108 .104, జలయజ్ఞం , ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఘనత ఈయనకే దక్కుతుందన్నారు . గల్లి నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి గారిదే అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. పేదల సింహాసనం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిని కొనియాడారు. సినియర్ పార్టీ నాయకులు షబ్బీర్, నరసప్ప, గోనెగండ్ల కాసిం,అసిఫ్, హజరత్ వలి,రఫిక్, అజయ్, సాయి హర్ష వికాస్ ,బాలు ,పవన్, తదితరులు పాల్గొన్నారు..

# అమెరికాలో ఘనంగా వైయస్ఆర్ 76వ జయంతి వేడుకలు.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



కడప రత్నాకర్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూఎస్ఏ కన్వీనర్, మాజీ ఉత్తర అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి. దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి గారు రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు దేశ రాజకీయాల్లోనే ఒక సంచలనం. పేదల పక్షపాతిగా, రైతు పక్షపాతిగా ఆయన సంపాదించుకున్న కీర్తి అజరామరం. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, 108 దేశానికే మార్గనిర్దేశం చేశాయి. నేడు ఆ మహనీయుడిని స్మరించుకోవడం ఇక్కడ అమెరికాలో తోటి అభిమానులతో కలిసి ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉంది. రాజన్న ఆశయాల సాధనే లక్ష్యంగా ఆయన పేరుతో ఏర్పాటైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పని చేయడం, శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడవడం నా అదృష్టంగా భావిస్తాను. తండ్రిని మించిన తనయుడిగా కరోనా కష్ట కాలంలోనూ అద్భుతంగా ప్రభుత్వాన్ని నడిపిన వ్యక్తి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు. సంక్షేమం, మ్యానిఫెస్టోను అమలు చేయడం అంటే ఇదీ అనేలా ఇంటింటికీ పథకాలను తీసుకెళ్లిన ఘనత జగన్ గారిది. రైతులకు, పేదలకు, విద్యార్థులకు, మహిళలకు ఇలా అన్ని వర్గాలకు భరోసా కల్పించే నాయకత్వం వైయస్ జగన్ గారిది. భవిష్యత్తులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, వచ్చే ఎన్నికల్లో దిగ్విజయంగా గెలుపొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించాలని కోరుకుంటున్నాను.

# పట్టణానికి తలమానికంగా తాళ్ళ చెరువును తీర్చిదిద్దింది నిరంజన్ రెడ్డి .

**ఉదయం న్యూస్ వనపర్తి**



అభివృద్ధిలో 22వ వార్డును అగ్రభాగాన నిలిపింది నిరంజన్ రెడ్డి .

చేసిన అభివృద్ధిని కాపాడుకోలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం. నందిమల్ల.అశోక్

జిల్లా మీడియా కన్వీనర్. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఈరోజు 22వ వార్డులో పర్యటించి ప్రజలను కలసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ 22వ వార్డును అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన ఘనత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ది అని కొనియాడారు. 22వ వార్డులో శిథిలావాస్తకు చేరిన తాళ్ళ చెరువును కోట్ల రూపాయల ప్రభుత్వానిధులు,తన సొంత నిధులు ఉపయోగించి కట్ట, అలుగు,సెంట్రల్ లైటింగ్,గ్రీనరీ,పానగల్ రోడ్డుకు లింక్ చేస్తూ కాశీంనగర్ రోడ్డు వరకు బైపాస్ మరియు,అంబేద్కర్ చౌరస్తా నుండి రోడ్ల విస్తరణ,ప్రతిష్టాత్మకంగా వార్డులో ఏం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయం,మొట్టమొదటి వనపర్తి ఎం.ఎల్.ఏ సురవరం. ప్రతాప్ రెడ్డి విగ్రహం, బస్ సెల్టర్,వెటర్నరీ డివిజన్ కార్యాలయం,ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధికి బాటలు వేసింది నిరంజన్ రెడ్డి ని అన్నారు. చేసిన అభివృద్ధిని పరిరక్షించుకోలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని అశోక్ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని రోడ్ల విస్తరణ పూర్తి చేయాలని తాళ్ళ చెరువు ట్యాంక్ బండ్ పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ పర్యటనలో మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం మీద దుమ్ము ఎత్తిపోశారని 420 హామీలు,6గ్యారంటీలు ఇచ్చి మోసం చేశారని మహిళకు 2500,ఆసరా పింఛన్లు 4000,గ్యాస్ సబ్సిడీ,ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని మాతరపున బి.ఆర్.ఎస్ పార్టీ పోరాడాలని మేము మీకు అండగా ఉంటామని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

మజీద్ నందు ఉన్న మదరసా స్కూల్ సందర్శించి విద్యార్థులను,ఉపాధ్యాయులను కలసి సమస్యలు తెలుసుకున్నారు. వార్డులో ఉన్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి

పరిష్కరిస్తామని ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు నందిమల్ల.అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రధాన కార్య దర్శి గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,స్టార్ .రహీమ్,గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్, సూర్యవంశం. గిరి, సునీల్ వాల్మీక ి,బెంగాలీ.రఘు,నందిమల్ల. రమేష్,వార్డ్ నాయకులు కె.నాగరాజు, వడ్డే.శివ, ఏ.కె.పాషా,యుగంధర్ రెడ్డి,ముని కుమార్, అనపటి.రాము, బాలరాజు,రామ్ చంద్రయ్య, ఖాదర్స,వెంకట్ స్వామి,తోట.శ్రీను,జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

76 వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైయస్సార్ సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కడప జిల్లా ఇన్చార్జి మూసాని శ్రీనివాసరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి డిసిసి జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్ జమ్మలమడుగు ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి ప్రొద్దుటూరు ఇంచార్జ్ ఇర్ఫాన్ కమలాపురం ఇన్చార్జి అశోక్ కుమార్ రెడ్డి సుశీల్ కుమార్ హరి ప్రసాద్ గఫార్ డిసిసి జనరల్ సెక్రెటరీ అచ్యుతరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లారు భాష బద్వేల్ పట్టణ అధ్యక్షుడు నరసింహ బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు



# శ్రీ షిరిడి సాయిబాబా ఆశ్రమాన్ని దర్శించుకున్నారు.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనర్ పట్టణంలోని 29 వార్డ్ (శిల్పా స్టేట్) లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆశ్రమాన్ని దర్శించుకుని సంధ్య హారతి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సి.పి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు,మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: శ్రీ షిరిడి సాయిబాబా ఆశ్రమా అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సి.పి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు,మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు లతా రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోరిశెట్టి విశ్వనాథ్, సీనియర్ నాయకులు పాల శ్రీనివాస్ రెడ్డి,ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, 2వార్డ్ ఇంచార్జ్ చంద్రమోహన్,18వార్డ్ సోమేశ్,29 వార్డ్ ఇంచార్జ్ పామయ్య, జేరు బండి రఘువీరా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.



# ఘన నివాళులర్పించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మరియు పలువురు నేతలు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**


దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జయంతి సందర్భంగా పంజాగుట్ట చౌరస్తా లో వైఎస్ ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్,ఎమ్మెల్సీ బలమురి వెంకట్, సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్ నేతలు కేవీపీ రామచంద్రరావు, అంజన్ కుమార్ యాదవ్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. మహా నేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నాం. ఆయన రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిపారు.ఆయన మరణించి 15 సంవత్సరాలు గడిచిన ఇంకా ఆయన గుర్తులు ప్రజల్లో చిరస్మరణీయంగా ఉన్నాయివారికి ఘన నివాళులు అర్పిస్తు ఈనాటి యువత వారి శ్రమ, సమయస్ఫూర్తి రాజకీయాల్లోకి వచ్చే వారు వారి నుండి నేర్చుకొని ముందుకు పోవాలి.



# అప్పుడు హీరోయిన్‌గా.. ఇప్పుడు స్పెషల్ సాంగ్‌లో!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమాల్లో ది రాజా సాబ్ కూడా ఒకటి. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. మామూలుగా అయితే ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ మధ్యలో కొన్ని కారణాల వల్ల షూటింగ్ లేటైంది. ఇప్పుడు తిరిగి మళ్లీ పరిస్థితులు అనుకూలించడంతో రాజా సాబ్ ను వేగంగా పూర్తి చేసే పనిలో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. హార్రర్ కామెడీ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ప్రభాస్ తన కెరీర్లోనే మొదటి సారి ఈ జానర్ లో సినిమా చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందని ఎప్పట్నుంచో అంటున్న సంగతి తెలిసిందే. రాజా సాబ్ లో స్పెషల్ సాంగ్ ఉందని తెలిసినప్పటి నుంచి అందులో ఏ హీరోయిన్ నటిస్తుందా అని తెలుసుకోవడానికి అందరూ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎంతోమంది స్టార్ హీరోయిన్ల పేర్లు కూడా వార్తల్లోకి వచ్చాయి. అయితే ఇప్పుడు రాజా సాబ్ లోని స్పెషల్ సాంగ్ చేయబోయే హీరోయిన్ గా మిల్కీ బ్యూటీ తమన్నా పేరు వినిపిస్తోంది. ఈ మధ్య వరుస పెట్టి స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఐటెం సాంగ్స్ కు కేరాఫ్ గా మారిన తమన్నా రాజా సాబ్ లో ప్రభాస్ తో కలిసి కాలు కదుపుతుందని అంటున్నారు. రాజా సాబ్ లోని స్పెషల్ సాంగ్ షూటింగ్ డేట్స్ కోసం చిత్ర యూనిట్ తమన్నాతో చర్చలు జరిపారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇందులో నిజమెంతన్నది తెలియాలంటే రాజా సాబ్ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. కాగా గతంలో ప్రభాస్ కు జోడీగా తమన్నా మూడు సినిమాల్లో నటించారు. రెబల్, బాహుబలి1, బాహుబలి2లో ప్రభాస్ కు జోడీగా నటించిన తమన్నా ఇప్పుడు ప్రభాస్ పక్కన స్పెషల్ సాంగ్ చేస్తుందని వార్తలు వస్తుండగా అందరికీ ఈ సాంగ్ పై ఇంట్రెస్ట్ పెరిగింది. ఇక రాజా సాబ్ సినిమా విషయానికొస్తే ఈ సినిమాలో ప్రభాస్ ను డైరెక్టర్ మారుతి వింటేజ్ లుక్ లో చూపించబోతున్నట్టు టీజర్ చూస్తే అర్థమవుతుంది. రాజా సాబ్ లో ప్రభాస్ సరసన మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయన్లుగా నటిస్తుండగా, సంజయ్ దత్ సినిమాలో కీలకపాత్రలో కనిపించనున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 5న రిలీజ్ కానున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు.

# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే




దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి.

రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.

## కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం




టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.

## మళ్లీ టీవీ షోల్లో పాల్గొంటున్న స్మృతి ఇరానీ

మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. మళ్లీ టీవీ షోల్లో నటిస్తోంది. రాజకీయాల్లోకి రాకముందు .. క్యోంకి సాస్ బీ కబీ బహు తి .. ట-వీ సీరియల్‌లో స్మృతి నటించేది. అయితే ఫుల్ టైం రాజకీయాల్లోకి వచ్చాక ఆమె ఆ షోకు బ్రేక్ వేసింది. ఇప్పుడు మళ్లీ క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటిస్తోంది. దానికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ సీరియల్ 2000 నుంచి 2008 మధ్య ప్రసారమైంది. ఏడేళ్ల పాటు- వరుసగా ఆ సీరియల్ నెంబర్ వన్ స్పాట్‌లో ఉన్నది. తులసీ వీర్వాని పాత్రలో స్మృతి ఇరానీ నటిస్తోంది. ఫస్ట్ లుక్ డ్రెస్సులో.. స్మృతి మెరూన్ రంగు చీరలో ఉన్నది. జరీ పట్టు- బోర్డర్ ఉన్న చీరను ఆమె ధరించింది. చాలా



పెద్ద సైజులో ఉన్న ఎరుపు రంగ బొట్టు- పెట్టు- కున్నది. బంగారు ఆభరణంతో పాటు- బ్లాక్ బీమ్ మంగళసూత్రాన్ని ఆమె ధరించింది. వీ ద వుమెన్ షోలో బర్కా దత్త, కరణ్ జోహార్ తో మాట్లాడుతూ తన పాత్ర గురించి ఆమె తెలిపారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటించాలన్న ఒప్పందం ఉందని, 2014లో మళ్లీ ఆ సిరీయల్ చేయాలన్న ఒప్పందం ఉంది అని, కానీ పార్లమెంట్‌కు ఎన్నిక కావడం వల్ల టీ-వీ షో ఒప్పందాన్ని బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు . కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయాలని పీఎంవో ఆఫీసు నుంచి కాల్ రాగానే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు- ఆమె వెల్లడించారు. టీ-వీ, సినిమాల్లో నటించడం కన్నా.. దేశానికి సేవ చేయడం గొప్ప విషయం అవుతుందని రిషి కపూర్ చెప్పిన మాటల్ని ఆమె గుర్తు చేశారు.

## సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు- గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడుపొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు-ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు- గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే... వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి‘ అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు- పెడుతున్నారు.

## కాంతారా..ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్




కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ – చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు.

ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,